**Singers:** Madhavapeddi **Music Director:** Pendyala

శివ గోవింద గోవింద హరి గోవింద గోవింద ||2||

సంతానమే లేక స్వర్గమేలేదని చిట్టిపాపను తెచ్చి పెంచుకుంటారు || సంతానమే ||

సంతు కలిగిందంటే చిట్టిపాపాయి గతి శ్రీమతే రామానుజాయనమః || శివ గోవింద ||

తమ బాగుకోసమై తంటాలు పడలేరు ఎదుటి కొంపకు ఎసరు పెడతారయా

పొరుగు పచ్చకు ఓర్వలేని వారిగతి శ్రీమతే రామనుజాయనమః || శివ గోవింద ||

ఒరుల కోసం త్యాగమొనరించు వారొకరు పరుల మోసం చేసి బ్రతుకు వారింకొకరు ||2||

ఉపకారికే కీడు తలపెట్టువారి గతి శ్రీమద్రరమారమణ గోవిందో

హరి గోవింద గోవింద శివ గోవింద గోవింద

కలిమి లేనన్నాళ్ళు కలిసి మెలిసుంటారు కలిమి చేరినాడు కాట్లాడుకుంటారు

కలిమి పెంచే కాయకష్ట జీవుల పని శ్రీమతే రామానుజాయనమః || శివ గోవింద ||

ఆనాడు శ్రీ యోగి వీర బ్రహ్మంగారు కాలజ్ఞానము బోధ చేశారయా ||2||

ఈనాడు కొసవెర్రి వెంగళప్ప మాట అక్షరాలా జరిగి తీరేనయా || శివ గోవింద ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy